# AIIMS Bibinagar organises 3rd Annual Sports Event - SPARK 2023

## ఎయిమ్స్ హాస్పిటల్ లో ముగిసిన 3వ వార్షిక క్రీడలు



హైదరాబాద్ మార్చి 4 (తెలంగాణ చేతనం)

బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ లో 3వ వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఫిబ్రవరి 27వ తేదీ నుంచి మార్చి 4 తేదీ వరకు జరిగిన క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నరాంగ్, ఆధ్వర్యంలో స్పార్క్ 2023 క్రీడోత్సవాలను నిర్వహించగా స్పోర్ట్స్ కమిటీ సూపర్ ఇండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నీరజ్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలని శారీరకంగా, మానసికంగా ఉత్సాహంగా ఉంటారని సూచించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ నోడల్ ఆఫీసర్స్ డాక్టర్ శ్యామసుందర్, డాక్టర్ రేఖ ప్రియదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యాడకుల్ తదితరులతో పాటు నర్సింగ్ ఆఫీసర్స్, విద్యార్థులు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

బీబీనగర్, న్యూస్‌టుడే: క్రీడలు యువతలో మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని ఎయిమ్స్ అఫీషియేటివ్ డైరెక్టర్ నీరజ్ అగర్వాల్ పేర్కొన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాల మూడో వార్షికోత్సవాన్ని (స్పార్క్- 2023) పురస్కరించుకొని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా ఆధ్వర్యంలో గత



**ఎయిమ్స్ అఫీషియేటివ్ డైరెక్టర్ నీరజ్ అగర్వాల్‌తో విజేతలు**

నెల 27 నుంచి ప్రారంభమైన క్రీడలు శనివారం ముగిశాయి. వైద్య విద్యార్థులు నాలుగు బృందాలుగా ఏర్పడి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. వైద్య విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డీన్ రాహుల్ నారంగ్, స్పోర్ట్స్ కార్నివాల్ నోడల్ అధికారులు డాక్టర్ శ్యాంసుందర్, రేఖ ప్రియదర్శిని, డాక్టర్ శ్యామల పాల్గొన్నారు.

# Annual sports carnival at AIIMS ends

**The Hindu Bureau**
HYDERABAD

The 3rd annual sports carnival, 'SPARK 2023', of AIIMS Bibinagar, under the aegis of ED Vikas Bhatia, dean of academics Rahul Narang and medical superintendent Neeraj Agarwal, ended on Saturday.

The seven-day sporting event began on February 26. Students, faculty, and staff members, who were assigned to one of the four houses (Kakatiya, Chalukya, Maurya, Chola), participated in a variety of sporting events, both indoor and outdoor.

Prof. Agarwal encouraged students to regularly take part in sports for staying physically active. He appreciated the creation of sports houses and said that this would increase the inclusiveness and athleticism of youngsters.

nna Salai, Chennai-600002 and Printed by SDT RAO at Plot N